సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం । 31 । మే । 2024 । పేజీలు : 10

# ఛీ... ఛీ హోటల్స్

బొద్దింకలతో కూడిన ఇడ్లీ పిండి,
బూజు పట్టిన చికెన్

కాల పరిమితి చెందిన సాస్ బాటిల్స్
డేట్ లేకుండా నిల్వ ఉంచిన నూడుల్స్ ప్యాకెట్లు

అధికారుల తనిఖీలో లభ్యం

షాక్‌కు గురైన ఫుడ్ సేఫ్టీ అధికారులు

హోటల్ యజమానులకు
ఎస్ఎస్ఎస్ఏ చట్టం కింద నోటీసు

8 లో



# గోదారమ్మ గోస వినే నాథుడెవరు...?

- నడి గోదావరిలో జోరుగా ఇసుక తవ్వకాలు
- ర్యాంపుల్లోకి వస్తే అడ్డుకుంటున్న ప్రైవేట్ మాఫియా...?
- చెప్పేది శ్రీరంగనీతులు...చేసేది అక్రమ దందాలు
- విలేకర్లని అనుమతించని పట్టా ర్యాంపులు... అంతా సక్రమమేనా...?

2 లో



# కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, సంధ్యారాణి, డిసిపి రవీందర్, డిఆర్ఓ శ్రీనివాస్‌లతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష

ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పక్కడ్బందీ నిర్వహణకు దిశా నిర్దేశం



2 లో

శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం
గ్రా॥ కొనాయమాకుల, మం॥ గీసుగొండ, జి॥ వరంగల్.
స్వస్తి శ్రీ క్రోధి నామ సం॥ర వైశాఖ బ॥ దశమి తేది : 01-06-2024 శనివారము
శ్రీ హనుమాన్ జన్మోత్సవ ఆహ్వానము
తేది : 31-05-2024, 01-06-2024 మరియు 02-06-2024 రోజులలో
ఇరుముడి, మాల విరమణకు
విచ్చేయుచున్న స్వాములకు స్వాగతం - సుస్వాగతం
ప్రధాన అర్చకులు :
జాగర్లపుడి అయ్యప్ప శర్మ
దేవాలయ ధర్మకర్తలు
శ్రీ సీతా ఆనంద్ సా & బ్రదర్స్
సెల్ : 9849009125



# కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

వరంగల్ టౌన్, మే 30, మేజర్ న్యూస్: లోకసభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టాలని, ఇందులో ఎటువంటి లోటుపాట్లకు తావీయరాదని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.జూన్ 4వ తేదీననిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నేపధ్యంలో గురువారం ఏనుమామూల మార్కెట్ యార్డులో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా సంధ్యారాణి, డిసిపి రవీందర్, డి ఆర్ ఓ శ్రీనివాస్ లతో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఏర్పాట్లను ఏనుమముల మార్కెట్ యార్డ్ లో రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మూడంచెల భద్రత వ్యవస్థ, వాహనాల పార్కింగ్, మళ్లింపు, బారికేడింగ్, పారిశుద్ధ్యం, తాగునీరు, ఎన్నికల సిబ్బందికి కౌంటింగ్ ఏజెంట్లకు భోజనం, నిరంతరాయ విద్యుత్ సరఫరా, వైద్యం, మొబైల్ అంబులెన్స్ అందుబాటులో ఉంచడం, అగ్నిమాపక నివారణ పరికరాల, వాహనాల ఏర్పాట్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించి పక్కడ్బందీ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని విధాలా సన్నద్ధంగా ఉండాలన్నారు. గుర్తింపు కార్డులు కలిగిన సిబ్బంది, వ్యక్తులను మాత్రమే అనుమతించాలన్నారు. ఎన్నికల



కమిషన్ నిబంధనలకు లోబడి కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్స్ వద్దనే కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే సంబంధిత రాజకీయ పార్టీల ఏజెంట్లకు కూడా గుర్తింపు కార్డులను జారీ చేస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రవేశించే వారికి సెల్ఫోన్ అనుమతి ఉండదని, ముందుగానే సెల్ఫోన్ డిపాజిట్ చేసి రసీదు పొందాలని తెలిపారు. జూన్ 4 ఉదయం ఎనిమిది గంటలకు ఓట్లు లెక్కింపు పక్రియ ప్రారంభమవుతుందన్నారు. ప్రతి రౌండ్కు లెక్కింపు వివరాలను డిస్ప్లే బోర్డు నందు ప్రదర్శించడంతో పాటు, ఎన్ కోర్ నందు అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. లెక్కింపు పూర్తయిన అనంతరం ఈవీఎంలను తిరిగి స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచి సీల్ వేస్తారని తెలిపారు. రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు, ప్రజలు ఓట్లు లెక్కింపు సజావుగా పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు.



ఏనుమాముల మార్కెట్ యార్డులో ఏర్పాట్ల పరిశీలన .....

ఏనుమాముల మార్కెట్ యార్డులో నిర్వహించనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్ పి ప్రావిణ్య, సిపి అంబర్ కిషోర్ ఝా, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా సంధ్యారాణి, డిసిపి రవీందర్, డి ఆర్ ఓ శ్రీనివాస్ కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారదర్శకతతో కూడిన ఏర్పాట్ల విషయంలో ఖచ్చితత్వం పాటించే విధానంలో చేపట్టవలసిన వాటిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం విజిటర్స్ రిజిస్టర్ లో వారు సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, జిడబ్ల్యూ ఎంసీ, ఆర్ డబ్ల్యూ ఎస్, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, ఎన్ పి డి సి ఎల్,తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..



## విద్యారంగ సమస్యలపై కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు




పరకాల, మే 30, మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురు వారం పరకాల పట్టణాన్ని సందర్శించిన సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కల్యాణ్ ఆధ్వర్యంలో కలెక్టర్ ను మర్యాద పూర్వ కంగా కలిసి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పరకాల పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, త్రాగునీరు అలాగే మరుగు దొడ్లను నిర్మించాలని కోరారు . ప్రభుత్వ విద్య సంస్థలలో కంప్యూటర్ విద్యనుప్రారంభించాలన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్యను అందించేది కానీ ఇప్పుడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కంప్యూటర్ విద్యను పూర్తిగా బంద్ చేశారని పేర్కొన్నారు. కంప్యూటర్ విద్యను ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు. పరకాల పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ నూతన బిల్డింగ్ నిర్మించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ పాల్గొన్నారు.

# గోదారమ్మ గోస వినే నాథుడెవరు...?

కన్నాయిగూడెం, మే30(మేజర్ న్యూస్ సూర్య): గోదారమ్మ కడుపులో గునపం పోటెత్తుంది.రక్తపు మడుగులతో ఆ తల్లి మౌనంగా రోదిస్తుంది. తెలంగాణ గోదావరిలో ఆంధ్రా తోడేళ్ల పెత్తనం సాగుతుంది.రాత్రి పగలు అనే తేడా లేకుండా లారీల శబ్దం హోరెత్తుతుంది.ఎవరైనా ఇదేంతని అడిగితే అక్కడే ఉండే నకిలీ రైతుల రూపంలో ఉన్న ప్రైవేట్ సైన్యం అంతుచూస్తుంది. మరో అడుగు ముందుకు వేస్తే చంపేస్తామని కూడా బెదిరింపులకు పాల్పడతారు. ఇదంతా ఎవరికి తెలియకుండా జరుగుతుంది అనుకుంటే పొరపాటే కాంట్రాక్టర్ మరియు అధికార పార్టీ నేతల ఆదేశానుసారం అధికారుల అనుగ్రహానుసారం జరుగుతున్న అక్రమ పర్వంకి ఏటూరు, సింగారం పట్టా ర్యాంపులే నిదర్శనంగా దర్శనమిస్తుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 38ద్వారా రైతులు భూముల్లో ఇసుక మేటలు తీసేసే వ్యవసాయానికి అనుకూలంగా చదును చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది.కానీ అమాయక రైతులకు నయానో బయానో చెప్పి ఆంధ్రా కాంట్రాక్టర్ ఇసుక దొంగచాటున అమ్ముకోవడం జరుగుతుంది ఇది కూడా జనమెరిగిన సత్యం... అనుమతులు తీసుకున్న చోట నుంచి కాకుండా నడి గోదావరిలో భారీ యంత్రాల సహాయంతో రోజు 100 సంఖ్యలో లారీలల్లో ఇసుకను రవాణా చేయడం జరుగుతుంది.ఒక్కో లారీ నుంచి 3700 రూపాయలను లోడింగ్ పేరుతో ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఈ అక్రమ సంపాదనలో 1700 రూపాయలు టీఎస్ఎండీసీ సిబ్బందికి ముట్టజెప్పడం జరుగుతుందని బాహాటంగానే చెప్పడం జరుగుతుంది. ఇలా ప్రతిరోజు 3-4 లక్షల వరకు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు తెలుస్తుంది. నెలకి సుమారు ఈ అక్రమ సంపాదన కోట్లల్లో ఉన్నట్టు వినికిడి. ఏటూరు, సింగారం పట్టా ర్యాంపుల్లో అక్రమార్కులు బరితెగించి అధికారులకు మామూళ్ళ ఆశ చూపి సంబంధిత అధికారులు పాతిన హద్దు జెండాలను సైతం అర్ధరాత్రి తొలగించి



నడి గోదావరిలో భారీ యంత్రాల సహాయంతో ఇసుకను తోడుకుని తరలించడం జరుగుతుంది. రోజు వందల సంఖ్యలో లారీల్లో అదనపు బకెట్లు మరియు దొంగ వేబిల్లులు చూపించి దర్జాగా ఇసుకను రవాణా చేయడం జరుగుతుంది. ఏటూరు, సింగారం క్వారీల్లో అవినీతి అక్రమార్కులకు ఎవరూ అడ్డు వచ్చినా కూడా ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసి అడ్డుకుంటున్నట్లు సమాచారం. అట్టి ప్రైవేట్ సైన్యంలో ఎక్కువగా యువత ఉన్నట్లు వినికిడి. ఇసుక ర్యాంపుల వద్ద ముక్క, చుక్క ఆశ చూపి మద్యం మత్తులో వీరంగం చేస్తున్నట్లు సమాచారం.ఇంత పెద్ద ఎత్తున అవినీతి నడుస్తున్నా కూడా టీఎస్ఎండీసీ అధికారులు మాత్రం అంతా సక్రమమే అని చెప్పడం అనేక విమర్శలకు తావిస్తుంది.ఇసుక ర్యాంపులకు అనుమతులు కావాలంటే సవాలక్ష నిబంధనలు... మరి ఇసుక క్వారీ నిర్వహణలో మాత్రం ఇవేమి పట్టడం లేరు.ఆ నిబంధనలన్నీ కాగితాలకే పరిమితం అవుతున్నాయి.ఈ అనుమతులు అన్ని నీటి మీద రాతలే అవుతున్నాయి.ఇప్పటికైన జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఏటూరు, సింగారం క్వారీల్లో జరుగుతున్న అక్రమ దందాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.





# విత్తన కొనుగోలు విషయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి..!



## వ్యవసాయ శాఖ ఆమోదించిన సెంటర్లలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి..!!

### నకిలీ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దు

### వ్యవసాయ అధికారి ఏడిఏ లక్ష్మీనారాయణ

బయ్యారం మే 30 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాద్ జిల్లా, బయ్యారం మండల పరిధిలోని గౌరవరం గ్రామపంచాయతీలో వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో విత్తన కొనుగోలులో జాగ్రత్తలు ఎలా పాటించాలని అంశంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ అధికారి ఏడిఏ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, రైతులు ఎవరైనా విత్తనాలు కొనుగోలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి కొనుగోలు చేయాలని, కేవలం వ్యవసాయ శాఖ గుర్తించిన అదికృత డీలర్,మరియూ గుర్తింపు పొందిన సంస్థల దగ్గర తప్ప మరి,ఏ చోట కొనుగోలు చేసి, మోసపోవద్దని తెలియజేశారు. అదేవిధంగా మార్కెట్లో బిజీ త్రీ పేరుతో చలమణి అవుతూ రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఇలాంటి మోసపూరిత విత్తనాలు, కొనుగోలు చేయకూడదని సూచించారు. అనంతరం వ్యవసాయ శాఖ బయ్యారం మండల అధికారి రాంజీ నాయక్ మాట్లాడుతూ, ప్రస్తుత పంటలలో ఆయిల్ ఫామింగ్ మరియు వాటి ప్రోత్సహకాల గురించి వివరిస్తూ, వాటిపై రైతులు దృష్టి సారించి వ్యవసాయం




చేస్తే అధిక దిగుబడులు అధిక ఆదాయం వస్తుందని సూచించారు.ఆ దిశగా రైతులందరూ కృషి చేయాలని వారు కోరారు. అలాగే నకిలేని విత్తనాలు గురించి రైతులకు, ప్రజలకు,తెలియజేయాలని వ్యవసాయ శాఖ అధికారులు చర్లపల్లి,గౌరారం,వినోబ నగరంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,ఏవో రాంజీ నాయక్, ఏఈఓ పూజిత, జి సురేష్,పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చిహ్నాం మార్చితే ఉద్యమమే

## ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### పేర్ల మార్పుతో కాలయాపన చేస్తుంది

### ఓరుగల్లు అస్థిత్వాన్ని దెబ్బతీయవద్దు

### జనసేనపార్టీ ఇంచార్జ్ గాదె పృథ్వీ

స్టేషన్ ఘనపూర్,మే 30,మేజర్ న్యూస్(సూర్య): కాకతీయుల ఘనకీర్తికి చిహ్నానమైన కాకతీయ తోరణాన్ని రాష్ట్ర చిహ్నాం నుంచి తొలగించి ,ఓరుగల్లు ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై మరో పోరాటం తప్పదని జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వీ అన్నారు. గురువా రం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేం ద్రంలోని పార్టీ కార్యాలయంలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా వ్యతిరేక పాలనకు తెర లేపిందన్నారు. ప్రజలకు మంచి చేస్తారని గెలిపిస్తే ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి పేర్లు మా ర్చడం, చిహ్నాల మార్పు, తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పు తప్ప రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. ప్రజ లకు ఇచ్చిన హామీలను మరిచి కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు.ఇప్పటి వరకు రైతు రుణమాఫీ చేయలేదన్నారు.మహిళలు మహాలక్ష్మి పథకం కింద ఇస్తానన్న 2500 హామీలు నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిన ఇప్పటి వరకు ఏ ఒక ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మి అందలేదని తెలిపారు.పేరుకు ప్రజాపాలన తప్ప గత ప్రభుత్వ ఉనికి లేకుండా కక్ష సాధింపు పాలన జరుగుతుందన్నారు. పాలనలో మార్పు కావాలని అధికారం ఇస్తే ఆరునెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు.పాలన చేతకాక ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరునెలల్లోనే ఉమ్మడి రాష్ట్ర పాలన గుర్తు చేసారన్నారు.ఈ ప్రభుత్వానికి తక్కువ సమయంలోనే ప్రజల నుండి వ్యతిరేకత వచ్చిందని



పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తప్పదన్నారు.రాష్ట్ర చిహ్నాంలో కాకతీయ తోరణం మార్పు సరైన నిర్ణయం కాదని ఆ ఆలోచన మార్చుకోవాలని లేని పక్షంలో ఓరుగల్లు కేంద్రంగా మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ రజాక్, మునిగాల పవన్, సాయి, పోలె ప్రశాంత్, గ్యార బన్నీ, రవితేజ, విజయ్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ రాజముద్రను మారిస్తే మళ్ళీ ఉద్యమాలు

### గీసుగొండ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు



గీసుగొండ మే30 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను తెలంగాణ సమాజం వ్యతిరేకిస్తుందని గీసుగొండ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాజముద్ర నుండి కాకతీయ తోరణం,చార్మినార్ ను తొలగించి కొత్తగా ఎదో చేయాలని చూస్తున్నాడని అది సరైంది కాదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఏనాడు పాల్గొనని రేవంత్ రెడ్డి సమైక్యవాదని,చరిత్రను మార్చాలని చూస్తే మళ్ళీ ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు.రాష్ట్ర చిహ్నాం, గేయాన్ని మారుస్తే తెలంగాణ సమాజాన్ని కించపరిచినట్టేనని, తెలంగాణ ప్రజానీకానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



గీసుగొండ మే30 మేజర్ న్యూస్ (సూర్య): 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామానికి చెందిన సిలువేరు కమలాకర్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు.మృతునికి ముగ్గురు పిల్లలు ఉన్నారు,వాళ్ళ పరిస్థితి తెలుసుకున్న మృతుని పదవతరగతి క్లాస్ మేట్స్ 2003-2004 మిత్రులు 52, 600 ఆర్థిక సహాయం అందించి తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో సముద్రాల శ్రావణ్ కుమార్,కైలాస సంతోష్, నూనెటి శ్రీకాంత్,కొత్తపెల్లి నాగరాజు,నేరెళ్ల అనిల్, గణిపాక దయాకర్,జెల్ల రాజు, రాయరాకుల సుమన్,గణిపాక అశోక్,గోళ్ళ నాగరాజు,దూడే రాజు,మద్ది హరీష్ పాల్గొన్నారు.

# పంచముఖిలో కొనసాగుతున్న మూలమంత్ర హోమం

గీసుగొండ మే30 మేజర్ న్యూస్ (సూర్య ) వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో గత 40రోజుల నుండి పంచముఖ మూల మంత్ర హోమం కొనసాగుతున్నట్లు ఆలయ చైర్మెన్ సీతాఆనంద్ సా,ఆలయ అర్చకులు జాగర్లపుడి అయ్యప్ప శర్మ తెలిపారు.దేవతలను శుద్ధిచేయడంలో బాగంగా మూల మంత్ర హోమం నిర్వహిస్తున్నామని,గ్రహ,పీడలు ఏవైనా ఉంటే హోమం చేయడంతో తొలగిపోతాయాని అన్నారు.జూన్ 1 వరకు హోమం కొనసాగుతుందని వారు తెలిపారు.



## జూన్ 1న హనుమాన్ దేవాలయంలో మహా అన్నదానం



గణపురం మే 30 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో జూన్ 01 గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమాన్ని అన్నదాత బోనాల రాజమౌళి ఉమారాణి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వేద పండితులు ఆలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలచార్యులు తెలిపా ఈ మహా అన్నదాన కార్యక్రమానికి హనుమాన్ మాలాధారణ భక్తులు గ్రామ ప్రజలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం



పర్వతగిరి (మే 30) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను పర్వతగిరి ఎస్సై వెంకన్న అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్ తో కలిసి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణం యజమానులను తో మాట్లాడి రికార్డులను పరిశీలించారు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రతి దుకాణదారులను హెచ్చరించారు.

## హనుమాన్ దేవాలయ అభివృద్ధికి చేయూత



గణపురం మే 30 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ధర్మారా వుపేట గ్రామంలోనిఉత్తర ముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి బిల్ల రఘునాద్ రెడ్డి సహకారంతో గొర్లవీడు గ్రామ వాస్తవ్యులు తిప్పిరెడ్డి పద్మ- శంకర్ రెడ్డి లు రూ. 50,వేల వ్యయంతో గ్రానెట్ ను అందజేశారు హనుమాన్ దేవాలయ ఆవరణలో రేకుల షెడ్డు కోసం రూ. 30 వేల వ్యయంతో రాజోజు నిర్మల -ఆనందం, రాజోజు చం ద్రకళ -సాంబమూర్తి, రాజోజు రాధికా -రాజు దంపతులు నిర్మించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరించిన దంపతులకు శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెతి రవీందర్, వాలా నర్సింగరావు, దూలం శంకర్, ఆకుల దామోదర్, బెనికి రాజు గాజ రమేష్,పూజరి భాస్కర్, గంపల స్వామి, గందే శ్రీను, గడ్డం చందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కడగండ్ల కాలువలు

### వానాకాలం సమీపిస్తున్నా మరమ్మతుల ఊసులేదు

### ప్రతిపాదనల దశ దాటని పలు పనులు

### నిధులున్నా ఏళ్లుగా పూర్తికాని మరికొన్ని నిర్మాణాలు

### నీటిపారుదలశాఖ తీరుతో ప్రశ్నార్థకంగా పంటల సాగు

వెంకటాపురం నూగూరు మే 30 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాలెంవాగు ప్రాజెక్టు పరిధిలోది కాలువ పొడవునా ఇదే పరిస్థితి. దీని కింద 7,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించాల్సి ఉంది. ఈ ఏడాది జనవరిలో మరమ్మతులకు రూ.80 లక్షలకు ప్రతిపాదనలు పంపినా మంజూరు కాలేదు. వానాకాలం ఏరువాకకు రైతులు సిద్ధమవుతు న్నారు. వర్షాల కోసం ఎదురుచూస్తూ విత్తనాలు, ఎరువులు సమకూర్చుకుం టున్నారు. సాగునీటి కాలువల్లో ప్రవాహానికి ముందే మరమ్మతులు, పునరు





ద్ధరణ పనులు చేయాల్సిన నీటిపారుదలశాఖ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ప్రాజెక్టులు, చెరువుల కింద ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. కాలువల గండ్లు పూడ్చలేదు. మత్తళ్లకు మరమ్మతులు చేయలేదు. డిస్ట్రిబ్యూటరీల్లోని పొదలు అలాగే ఉన్నాయి. వర్షాలకు దెబ్బతిన్న లైనింగ్, కోతకు గురైన గట్లు, కట్టలను పటిష్ఠంచేసే పనులు పూర్తిస్థాయిలో జరగలేదు. ప్రతి ఆర్థిక సంవ త్సరం డేరూ.300 కోట్ల వరకు కేటాయిస్తున్నా విడుదలలో జాప్యం జరుగుతోం ది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రెండో బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ నిధులు రూ.45 కోట్లు పెండింగ్లో ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమా సికానికి సంబంధించి పనుల బిల్లులు రూ.80 కోట్లు బకాయి ఉన్నట్లు అంచనా. ఎన్నికల కోడ్లను ముందుగా అంచనా వేసి అత్యవసర పనులపై నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చివరికి 2నెలల క్రితం 120 పనులకు మినహాయింపు కోరుతూ ప్రతిపాదనలు పంపగా ఈసీ ఇటీవలే అనుమతించింది. కొద్ది రోజులో వర్షాలు రానున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులు పూర్తి కాలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆక్రమణకు గురవుతున్న అక్కల్ చెరువు...!

### ఆందోళనకు దిగిన ముదిరాజ్ కులస్తులు, ఆయకట్టు రైతులు

### హద్దులు ఏర్పాటు చేసి ఆక్రమణకు గురికాకుండా కాపాడాలి

చెన్నారావుపేట మే 30 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని అక్కల్ చెడ గ్రామ పరిధిలోని అక్కల్ చెరువు రోజురోజుకు ఆక్రమణకు గురవుతుంది. ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం సర్వే నంబర్ 245 లో 40 ఎకరాల 25 గుంటల విస్తీర్ణంలో చెరువు విస్తరించబడి ఉంది.కాని ఇటీవల చెరువు సమీపాన భూమిని కొన్న కొందరు వ్యక్తులు ఏకంగా నడి చెరువులోనే హద్దులు ఏర్పాటు చేసి మొరంను పోస్తూ చెరువును పూడ్చుతూ అక్రమంగా శిఖం భూమిని ఆక్రమించుకుంటున్నారని గ్రామానికి చెందిన ముదిరాజులు, రైతులు గురువారం చెరువు దగ్గర ఆందోళనకు దిగారు. దాదాపు 70మంది సభ్యత్వం కలిగిన మత్సకారులకు ఏకైక పెద్ద చెరువు ఇదేనని కొన్ని కుటుంబాలు చెరువుపైనే ఆధారపడి జీవిస్తున్నాయని కాని ఇప్పుడు కొందరు చెరువునే పూడ్చి చదును చేస్తూ శిఖం భూమిని యదేచ్ఛగా ఆక్రమించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ చెరువు కింద దాదాపు 150 ఎకరాల సాగు పారకం ఉందని ఇలా చెరువును పూడ్చడం ద్వారా పంటలకు నీళ్లు అందకుండా అవుతుందని ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత రెవెన్యూ, ఐబి అధికారులు స్పందించి ప్రభుత్వ లెక్కల ప్రకారం చెరువు శిఖం భూమిని సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసి ఆక్రమణకు



గురికాకుండా చూసి మత్స్యకారులను, రైతులను కాపాడాలని కోరారు. అక్రమంగా చెరువు శిఖం భూమిని ఆక్రమించుకున్న వారి పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులను కలుపుకుని ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముగ్ధుంపురం మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు బోనగిరి స్వామి, ముదిరాజ్ కుల పెద్దలు ముత్యం యాకయ్య, పెద్దమ్మల రాజేందర్, ముత్యం వీరస్వామి, ముత్యం రాజయ్య, మాజీ సర్పంచ్ తూటి పావనిరమేష్, మత్సపారిశ్రామిక డైరెక్టర్లు ముత్యం భద్రయ్య, నూకల సదానందం, తూటి రాజు, మహేష్, పెద్దమ్మల వీరన్న, ఆయకట్టు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏటూరులో జోరుగా మద్యం అమ్మకాలు

కన్నాయిగూడెం, మే 30(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలోని ఏటూరు గ్రామంలో కిరాణం ముసుగులో మద్యం అమ్మకాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. ఈ మధ్యలోనే ఏటూరు, సింగారం గ్రామాల్లోని పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకి టీఎస్ఎండీసీ అధికారులు అనుమతులు ఇవ్వడం అందరికీ తెలిసిందే. దీంతో ఇసుక క్వారీలకు వచ్చే లారీ డ్రైవర్లే లక్ష్యంగా చేసుకుని మద్యం అమ్మకాలు చేస్తున్నట్లు సమాచారం. ఇసుక క్వారీకి వెళ్లే ప్రధాన రహదారి వద్ద బార్






రెస్టారెంట్ లను తలపించేలా సిట్టింగులు ఏర్పాటు చేసి మరి మద్యం అమ్మకాలు చేస్తున్నట్లు సమాచారం. 150రూపాయలకు దొరికే బీర్లను 200 రూపాయల కూల్ డ్రింక్స్ తో కలిసి ఫ్రిడ్జ్ లో పెట్టి అమ్మడం జరుగుతుందని పలువురు బహాటంగానే మాట్లాడుతున్నారు.ఇంత నడుస్తున్న ఎస్కైజ్ అధికారులు మాత్రం తనిఖీలు చేయకుండా మామూలుగానే ఉండటం ఏంటని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అప్పటికయినా ఎస్కైజ్ , పోలీస్ అధికారులు దాడులు చేసి రోడ్లపై మద్యం అమ్మకాలు చేయకుండా నిర్మూలించాలని పలువురు కోరుకుంటున్నారు.

## ఎన్నికల కోడ్ ముగియగానే వెంటనే కుల గణన చేపట్టాలి

**బీసీల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటం చేయాలి**

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్**



హనుమకొండ, మే 30 (మేజర్ న్యూస్): శాస్త్రీయమైన కుల గణన చేయడం ద్వారానే భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉంటుందని, అప్పుడే బీసీలకు సమగ్ర న్యాయం జరుగుతుందని, దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ చూపి వెంటనే కుల గణన చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్ అన్నారు. గురువారం హన్మకొండ లో ఆయన మాట్లాడతు కుల గణనలో పౌరుల మొత్తం సమాచారంతో పాటు వారి కులాల సమాచారం కూడా సేకరిస్తారు. వివిధ కులాల స్థాయి, వారి ముందడుగు, వెనుకబాటు స్థాయి, ప్రభుత్వ ఉద్యోగాలలో వారి ప్రాతినిధ్యం, ఇతర సమాచారాన్ని కుల గణన నుండి ప్రభుత్వం తెలుసుకుంటుందాని తెలిపారు.ప్రభుత్వ పథకాలతో ఏయే కులాలు లబ్ధి పొందుతున్నాయి, ఏయే కులాలు వారికి అందకుండా పోతున్నాయనే సమాచారం కుల గణన ద్వారా వెలుగులోకి వస్తుందని రవి కృష్ణ గౌడ్ స్పృ ష్టం చేశారు.అప్పుడే సమాజంలోని వెనుకబడిన కులాల అభ్యున్నతికి సరైన చర్యలు తీసుకోవచ్చున్నారు. 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, 2015లో, అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 'సామాజిక-ఆర్థిక,కుల గణన' డేటాను బహిరంగపరుస్తామని హామీ వచ్చినట్లు గుర్తు చేశారు.కానీ దానిపై కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదుని తెలిపారు. 2018లో జనాభా గణన అంశంపై జరిగిన సమావేశంలో పాల్గొన్న తర్వాత అప్పటి హోం మంత్రి రాజ్నాథ్ సింగ్ కుల గణనను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు, అయితే ప్రస్తుత హోం మంత్రిత్వ శాఖ 2021 దశాబ్ధ జనాభా గణనలో కుల గణనను నిర్వహించడానికి నిరాకరించిందిని అన్నారు. జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ కూడా కుల గణనను నిర్వహించాలని భారత ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని, అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కుల గణన విషయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీని కచ్చితంగా నెరవేరుస్తదని నమ్ముతున్నామని, రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని, ఎన్నికల కోడ్ ముగియగానే రాష్ట్రంలో వెంటనే కులగణన చేపట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రవి కృష్ణ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.




## భానుడి భగభగ...!

**మండుతున్న ఎండలు... నిర్మానుష్యంగా రహదారులు**

**బయటికి రావాలంటేనే జంకుతున్న జనం**

చెన్నారావుపేట మే 30 (సూర్య మేజర్ న్యూస్): బానుడు భగభగ మండి పడుతున్నాడు. గత మూడు నాలుగు రోజుల నుండి రోహిణి కార్తే ప్రవేశించడంతో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బయటికి రావాలంటే ఎండ వేడిమికి తట్టుకోలేక జనం జంకుతున్నారు. దీంతో గ్రామాలలోని రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. అదేవిధంగా ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.అంతేకాక ఎండ వేడిమిని తట్టుకోలేక జనం శీతల పానీయాల వైపు పరుగులు పెడుతున్నారు. ఇళ్లలో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు వేసుకొని బయటకు వెళ్లకుండా ఉంటున్నారు. మరికొందరు చెట్ల కింద సేద తీరుతున్నారు.



## ఆర్టిజన్ల సమస్యలను పరిష్కరించాలి



గణపురం మే 30 మేజర్ న్యూస్ సూర్య: ఆర్టిజన్ ల సమస్యలను పరిష్కరించాలని గణపురం మండలం కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్-58 జెన్ కో అధ్యక్షులు ఎలకంటి రగోత్తం ఆద్వర్యంలో గురువారం విద్యుత్ సౌదా లో డైరెక్టర్ హెచ్ ఆర్ (అడ్మినిస్ట్రేషన్)ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. కెటిపిపి లోని అర్టిజన్ కార్మికులు సుదూర ప్రాంతాల నుండి వస్తున్నారని వసతి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అర్టిజన్ కార్మికులకు వసతి గృహాలు₹ సినియారిటి జాబితా చేసి పదోన్నతులు కల్పించి, యూనిఫాంలను రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి సంవత్సరం సబ్బులు, సరుపులు, క్లాత్ లు అందించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రిజినల్ కార్యనిర్వాహక అధ్యక్షులు మామిండ్ల నాగరాజు, సభ్యులు లక్కం విజేందర్, బొమ్మకంటి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియాలో ఘనంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



మల్హార్, 30 మేజర్ న్యూస్ సూర్య: ప్రజా పాలనకు పునాదులు వేసిన ప్రజా మేనిఫెస్టో రూపకర్త తెలంగాణ రాష్ట్ర ఐఖీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా వందేళ్ల ఘన చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు పులిగంటి సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట శ్రీనివాస్, ఆఖిఊ వైస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ యువ నాయకులు వేణుగోపాల్, తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ చంద్రశేఖర్, ఓయూ ఆఖిఊ అధ్యక్షులు అంబేద్కర్ తో పాటు యూనివర్సిటీ స్కాలర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

## హేమాచల ఆదాయం 11.62 లక్షలు



మంగపేట, మే 30, సూర్య(మేజర్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు గుట్టపై వెలసిన శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారి దేవస్థానంలో 27-3-2024 నుండి 29-5-2024 వరకు భక్తులు సమర్పించుకున్న కానుకల 13 హుండీలను గురువారం ఇంచార్జ్ ఈఓ మహేష్ ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ సందర్భంగా నోట్ల ద్వారా రూ. 11,31,920/- , నాణెములు ద్వారా రూ. 30,854/- రాగా మొత్తం రూ. 11,62,774/- రూపాయలు వచ్చినట్టు ఇంచార్జ్ ఈఓ తెలిపారు. ఈ లెక్కింపులో రెండు అమెరికా డాలర్స్, రెండు మలేషియా డాలర్స్ వచ్చినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ-ధర్మాదాయ శాఖ మహుబుబాద్ డివిజన్ పరిశీలకులు కవిత, ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, రాఘవ చార్యులు, ఈశ్వర్ చంద్ శర్మ, పవన్ కుమార్ చార్యులు, అలయ సిబ్బంది మురియు నిమ్మల రాజు జానపదాలు కళాకారుల బృందం తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రంలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 30 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో నిర్వహించి బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం కొనసాగింది॰ఈ కార్యక్రమం లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాష్ రెడ్డి జిల్లా నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు పోతర్ల ప్రేమ్ కుమార్,మట్టెవాడ సురేష్ అఖిల్, అజయ్,మహేందర్, రాజు,ప్రవీణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధురాలు మృతి...!



చెన్నారావుపేట మే 30 (సూర్య మేజర్ న్యూస్): శతాధిక వృద్ధురాలు మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన రాస మల్ల శాంతమ్మ (102) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిపారు. శతాధిక వృద్ధురాలు శాంతమ్మ మృతి చెందడంతో గ్రామంలోని పలు పార్టీల నాయకులు, పలువురు ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన, మోకుదెబ్బ నాయకులు, ప్రముఖులు



నర్సంపేట మే 30 సూర్య మేజర్ (న్యూస్ ): పట్టణంలోని సత్యం ఫంక్షన్ హాలులో సీనియర్ రిపోర్టర్ పాల్వంచ విజయ -సత్యనారాయణ దంపతుల ఏకైక కూతురు ఓలీవ వివాహం జగిత్యాల జిల్లాకు చెందిన ఒండపల్లి రమేష్ తో గురువారం జరిగింది. ఈ వివాహానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, పట్టణ ప్రముఖులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, ఆంధ్రజ్యోతి నర్సంపేట ఆర్సీ ఇంచార్జి ఉగ్గిడి శివుడు, సీనియర్ గైయనకాల జిస్ట్ డా.నీరటి రాజారామ్, రామకృష్ణ జూనియర్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ మాచర్ల రమేష్ గౌడ్, మాతృశ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ గడ్డం శ్రీనివాస్,జేఏసీ నాయకులు సాంబరాతి మల్లేశం,కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, దండెం రతన్ కుమార్,జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరే

# విత్తనాలు కొనుగోలు చేయాలి

## నకిలీ విత్తనాల నియంత్రణకు 2 టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు: కలెక్టర్ ఇలా త్రిపాఠి



ములుగు, సూర్యప్రతినిధి మే 30 (మేజర్ న్యూస్): వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని, జిల్లాలో నకిలీ విత్తనాలు నియంత్రణకు జిల్లా స్థాయిలో 2 టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని, విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, సంబంధిత కంపెనీ లేబుల్ ఉన్న ప్యాకెట్లను కొనాలని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకుంటే ఒకవేళ నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి రానప్పుడు సంబంధితడీలర్లపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.

### వదంతులు నమ్మవద్దు

కొంతమంది విత్తన కంపెనీలు, వ్యాపారం నిమిత్తం తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. ఏ రకమైన పత్తి విత్తనలైన దిగుబడి ఒకే రకంగా ఉంటుంది. సాగు పద్ధతులు భూమి లోపల ఉన్న బలం ఆధారంగా పంట దిగుబడి ఆధారపడి ఉంటుంది. రకాలను బట్టి కాదు. అన్ని రకాల పత్తి విత్తనాలు మంచివే. విత్తనాలు కొన్న వెంటనే ఇంటి లోపల భద్రపరుచుకోవాలి. ఎండవేడికి పెట్టరాదు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం సహాయ వ్యవసాయ సంచాలకులు ములుగు, ఏటూరు నాగారం, విత్తన ధ్రువీకరణ అధికారి పోలీసు అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని, వీరు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని, రైతులు ఎవరైనా బిజి-3, హెచ్.టి ప్రతి విత్తనాలు రాత్రి వేళల్లో గ్రామాల్లో తిరిగి అమ్మే విత్తనాలు గురించి సమాచారం తెలిస్తే టాస్క్ ఫోర్స్ అధికారులు, ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీపాల్ 7288894761, ఏటూరునాగారం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీధర్ 7288894766, ఫోన్ నెంబర్ లకు సమాచారం అందించాలని, అధికారులకు సమాచారం అందించినవారి వివరాలు గోప్యంగా ఉంచబడినని తెలిపారు. వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్ యంత్రాంగం సహాయంతో వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నకిలీ విత్తనాలు అరికట్టడంలో ఎవరైనా తమకు తెలిసిన సమాచారం ఉంటే అందించి రైతు సంక్షేమానికి తోడ్పడగలరని ప్రకటనలో పేర్కొన్నారు.

# విత్తనాలు ,ఎరువుల షాపును తనిఖీ చేసిన కలెక్టర్



### రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందాలి

జనగామ, మే 30, మేజర్ న్యూస్: రైతులకు నాణ్యతతో కూడిన విత్తనాలు ఎరువులు సకాలంలో అందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఆదేశించారు.గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని జెకెఎస్ విత్తనాల షాపు ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా రిజిస్టర్లను తెప్పించుకొని రోజు వారి విక్రయాలను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాల స్టాకు నిల్వలను రిజిస్టర్ ల వారీగా పరిశీలిస్తూ విక్రయ వివరాలు నమోదు చేస్తూ, ఏ రైతుకు విక్రయిస్తున్నారో వారి పేరు, చిరునామా, సెల్ నెంబరు వంటి పూర్తి వివరాలు తప్పనిసరిగా ఉండా లన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, విత్తనాలు ఎరువుల విక్రయాలలో రైతులు మోసపోకుండా రైతులకు అండగా నిలబడాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులతో ఫోన్లో స్వయంగా మాట్లాడారు. రైతులు ఎమ్మార్పీ ధరకే విత్తనాలు కొనుగోలు చేశామని తెలపడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. విత్తన లైసెన్స్ కలిగిన దుకాణాలలో లభించే అన్ని రకాల పత్తి విత్తనాలు ఒకే రకమైన దిగుబడినిస్తాయని, కేవలం ఒక రకమైన పత్తి విత్తనాలకే రైతులు మొగ్గు చూపరాదని ఈ విషయం జిల్లాలోని రైతులందరూ గ్రహించాలన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు అందజేయాలనే గొప్ప సంకల్పంతో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్ వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలి



జూన్ 1 నుంచి అందుబాటులోకి

గ్రూప్ - 1 ప్రిలిమ్స్ హాల్ టికెట్లు

జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం

జూన్ 10లోపు అమ్మ

ఆదర్శ పాఠశాలల పనులు పూర్తిచేయాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ, మే 30, మేజర్ న్యూస్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ సీతారాంలతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పోలీసు పరేడ్ నిర్వహించాలని, అలాగే బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ లో జెండా ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. మండలాల్లో, గ్రామాల్లో, మునిసిపల్, ఇతర కార్యాలయాల్లో ఉదయం 9 గంటలలోపు జెండాను ఆవిష్కరించాలని సూచించారు. ప్లాస్టిక్ జెండాలను ఉపయోగించకూడదన్నారు. వేడుకలకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, ఫైర్, తదితరాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అదే విధంగా వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించుటకు తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 1 నుంచి అందుబాటులోకి గ్రూప్-1 ప్రిలిమ్స్ హాల్ టికెట్లు అనంతరం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లపై ఆయన సమీక్షించి మాట్లాడారు. 563 గ్రూప్-1 పోస్టులకు గాను జూన్ 9న ఉదయం 10.30 గంటల నుంచి ఒంటి గంట వరకు ప్రిలిమ్స్ పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 3697 మంది అభ్యర్థులు 14 పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-1 పరీక్షకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు 14, డిపార్ట్మెంటల్ అధికారులు 14, అబ్జర్వర్ లు 14, ఫ్లయింగ్ స్క్వాడ్ లు నలుగురు, రూట్ అధికారులు ఐదుగురిని నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. వంద శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలని, పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.

### అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ కీలక సూచనలు..

జూన్ 1న మధ్యాహ్నం 2 గంటల నుంచి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష హాల్ టికెట్ లు అందుబాటులోకి రానున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యా సంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, ఉదయం 9 గంటల నుంచే పరీక్ష హాల్లోకి అనుమతిస్తామని, 9.30 గంటలకు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రారంభమవుతుందని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే 10 గంటలకు గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఆందోళనకు గురి కావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 9866011608 నంబరులో సంప్రదించాలని, నిపుణులు అందించే సలహాలు, సూచనలచే వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.

### ఈ-ఆఫీస్ పోర్టల్ లోకి అన్ని శాఖల వివరాల నమోదు....

అనంతరం ఐడీఓసీ పరిపాలన విభాగానికి సంబంధించి సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. సమీకృత కలెక్టరేట్ లోని అన్ని శాఖల ప్రతి ఒక్క స్టాక్ వివరాలు స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. అలాగే ఇన్వెంటరీ మేనేజ్మెంట్ లో భాగంగా ప్రతి ఒక్క ఫైల్ ను ఈ-ఆఫిస్ పోర్టల్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ పరిసరాల్లో పచ్చదనం పెంపునకు మొక్కలను నాటాలని, పరిశుభ్రత పాటించాలని అన్నారు. నిర్వహణకు సంబంధించి ఏవైనా మరమ్మతులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

### జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం....

బడిబాట ఏర్పాట్లకు సంబంధించిన కలెక్టర్ సమీక్షలో మాట్లాడారు. జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం కానున్నందున, జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, టెక్స్ట్ బుక్కులు, యూనిఫాంలు తదితర వాటిని అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో మహిళా సమాఖ్య లతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో బడి బయట చిన్నారులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పాలన్నారు. ప్రధానంగా బాలికల చదువును బలోపేతం చేసేందుకు గాను, మహిళా సమాఖ్య లచే వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్వాడీల్లో 5 ఏళ్లు పూర్తయిన చిన్నారులను ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చేర్చాలన్నారు. హాస్టల్ వార్డెన్ లు, ఎంఈఓ లు ఎంతో బాధ్యతగా ఇంటింటికీ వెళ్లి బడి బయట పిల్లలను గుర్తించి, అవగాహన కల్పించి, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పాలని ఆదేశించారు. జూన్ 10 లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీలను సందర్శించి, శానిటేషన్, తాగునీరు వంటి వాటిని పర్యవేక్షించాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో ఆర్డీఓ ఘనపూర్ (స్టేషన్) డీఎస్ వెంకన్న, జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ ప్రతినిధి, మే30,మేజర్ న్యూస్ (సూర్య): జూన్ 3 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ లో గురువారం రోజున బడి బాట కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టొప్పో తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు విద్యా సంవత్సరం ప్రారంభం లో జూన్ 3 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమాన్ని విజయ వంతం చేయుటకు సంబంధిత శాఖల అధికారులతో దిశ నిర్దేశం చేశారు.రానున్న విద్యా సంవత్సరం లో ఉన్న డ్రాప్ ఔట్స్ లేకుండా ప్రభుత్వ పాఠశాల లో బడి ఇడు పిల్లలని బడిలో చేర్పించుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో పాటు సంబంధిత లైన్ అధికారులు ప్రభుత్వ పాఠశాలల అడ్మిషన్లు పెంచేలా ప్రతిపాదనలు తయారు చేసి బడి బాటను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. బడి బాట నిర్దేశించిన ప్రతిపాదనల ననుసరించి సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు దిశా నిర్దేశం చేసి విద్యార్థుల భవిష్యత్ కు బంగారు బాటలు వేసేలా బడి బాట కార్యక్రమం లక్ష్యాలను సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు జిల్లాను విద్యలో ప్రగతి సాధించేందుకు కృషి చేయాలని అన్నారు.తెలంగాణ సాంస్కృతిక కళకారులు ఈ బడి బాట కార్యక్రమం లో పాల్గొని చదువుకుంటే కలిగే ప్రయోజనాలను పాటల రూపంలో విద్యార్థులకు అర్థం అయ్యే లా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీ.ఈ.ఓ నర్మద, డి.డబ్ల్యు.ఓ వరలక్ష్మి, డి.పి.ఓ హరిప్రసాద్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ఎర్రయ్య ,డీఈఓ రామారావు, ఈ.డి.ఎస్.సి కార్పొరేషన్ బాలరాజు, బి.సి సంక్షేమ అధికారి నరసింహస్వామి డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ కళావతి బాయి, మైనారిటీ శాఖ అధికారి శ్రీనివాస్,కార్మిక శాఖ అధికారి రమేష్, కె.జి.బి.వి అధికారి విజయకుమారి,మెప్మా అధికారులు నళిని, అడిషనల్ డి ఆర్ డి ఓ జయశ్రీ, మునిసిపల్ డీఈ.ఉపేందర్ పాల్గొన్నారు.

# మరమ్మతుల వేగం పెంచండి

### జూన్ 5 కల్లా మరమ్మతులు పూర్తి చేయాలి

### మహా ముత్తారం మండల పర్యటనలో

### జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా

భూపాలపల్లి రూరల్ మే 30 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు మరమ్మతులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ భవేష్ అధికారులతో కలసి మహాముత్తారం మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పాఠశాలల్లో జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిధిలా వస్థలో ఉన్న ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని విద్యార్థులకు ఆహ్లాదకరంగా తయారు చేయ డంతో పాటు నాణ్యమైన విద్యాబోధన చేసేందుకు అనుకూలంగా మారుతు న్నాయని ఆయన పేర్కొన్నారు. ముందుగా మహాముత్తారం మండలం కో



నంపేట గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో చేపట్టిన మరమ్మతులను,





కొత్త ముత్తారం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో చేపట్టిన పనులు, మహాముత్తారం గ్రామంలోని కెజిబివి పాఠశాలలో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు చేపట్టిన గ్రామ సమాఖ్య లతో మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులను జూన్ 5 వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మహాముత్తారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్మిస్తున్న డాక్టర్ క్వాటర్స్ ను సందర్శించి ఆగస్టు 15 లోపు భవన నిర్మాణం పూర్తి అవ్వాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం మహాముత్తారం లో గల రైతు వేదికలో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి మరియు పనులు పూర్తి చేసే గడువును మండలంలోని ఆయా పాఠశాలల హెడ్ మాస్టర్లు, కాంట్రాక్టు పనులు చేపట్టిన వివో లతో సమీక్ష నిర్వహించి పెండింగులో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి వారం రోజుల ముందే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. రైతు వేదిక ప్రాంగణంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా కుట్టించిన స్కూలు యూనిఫామ్స్ ధరించిన చిన్నారులు జిల్లా కలెక్టర్ కు పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్కూల్ యూనిఫామ్స్ కుట్టిన మహిళలను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ నరేష్, సెక్టోరియల్ అధికారి కిషన్ రావు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎం పి డి ఓ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ డి ఈ శేషగిరిరావు, ఏ ఈ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

## ఘనంగా నిర్వహించాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు



భీమదేవరపల్లి మే 30 మేజర్ న్యూస్: జూన్ 2 తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు.ఈ ఉత్సవాలను దశాబ్ది ఉత్సవాలు గా జరుపుకోవాలని కోరుకున్న10 సంవత్సరాల తరువాత ప్రజలు కోరుకున్న , ప్రజలు ఆకాంక్షించిన తెలంగాణ ప్రభుత్వం ఏర్పడింది.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న తెలంగాణ వేడుకలు ప్రతి గ్రామాన ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలి తెలంగాణ ఏర్పాటు దీర్ఘకాలిక ఆకాంక్ష నెరవేర్చిన సోనియా గాంధీ గారికి ధన్యవాదాలు చెప్పాలని పొన్నం ప్రభాకర్ తెలిపారు.అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ,ప్రభుత్వం పక్షాన తెలంగాణ ప్రతి పౌరుడికి విజ్ఞప్తి చేస్తున్నానని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# ఛీ... ఛీ హోటల్స్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 30, మేజర్ న్యూస్: బూజు పట్టిన కూర గా యాలు, బొద్దింకలతో కూడిన ఇడ్లీ పిండి, కుళ్లిన చికెన్ , కాల పరిమితి చెందిన సాస్ బాటిల్స్ , డేట్ లేకుండా స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన నూడుల్స్ ప్యాకెట్లు చూసి ఫుడ్ సేఫ్టీ అధికారులు షాక్ కు గురైన్నారు. గురువారం రాష్ట్ర ఫుడ్ సేఫ్టి కమిషనర్ ఆదేశాల మేరకు జోనల్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో వివిధ జిల్లాలో ఫుడ్ సేఫ్టి ఆఫీసర్స్ బృందంతో హనుమకొండ జిల్లా కేంద్రంలో విస్తృత తనిఖీ నిర్వహించారు. పట్టణంలోని అరణ్య , జంగల్ తీమ్ రెస్టారెంట్‌లో రిఫ్రిజిరేటర్‌లో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం సరైన ఉష్ణోగ్రతను మైంటైన్ చేయకపోవడమే కాకుండా ఫుడ్ గ్రేడ్ లేని ప్లాస్టిక్ కవర్లలో భారీగా మాంసపు ఉత్పత్తులను నిలువ చేసి హానికర ప్రమాదకరమైన రంగులను కలిపిన పన్నీరు, తుప్పు పట్టిన వంట పాత్రల ను వంటలు తయారు చేయడానికి ఉపయోగించి, ఫంగస్ బూజు పట్టిన కూరగాయాలను గుర్తించడంతో హోటల్ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ అప్పటికప్పుడు ప్రజల ఆరోగ్యానికి భంగం కలవకూడదని 26 కేజీల మాంసపు ఉత్పత్తులను ధ్వంసం చేసి నోటీసులు జారీ చేసినట్లు





తెలిపారు. శ్రేయ హోటల్ లో తనిఖీ చేయగా 11 కేజీల రంగు కలిపిన బూజు పట్టిన చికెన్, ప్రిపేర్ ఫిష్ టిక్కా, అపరిశుభ్ర వాతావరణంలో నిలువ ఉంచి బొద్దింకలతో కూడిన ఇడ్లీ పిండి, బెల్లం ధ్వసం చేసి నోటీసులు ఇచ్చినట్లు జ్యోతిర్మయి తెలిపారు. కాకతీయ హోటల్స్‌ను తనిఖీ చేయగా హానికరమైన కృత్రిమ రంగులు కలిపిన ఆహార పదార్థాలను గుర్తించ డంతో పాటు భారీగా రంగు డబ్బాలను, మళ్లీ మళ్లీ కాల్చిన రియూజుడ్ 10 లీటర్ల మంచి నూనెను ,కాలం చెల్లిన కసూరి మేతి , ఎవరెస్టు చికెన్ మసా లాలు, కాల పరిమితి చెందిన సాస్ బాటిల్స్‌ను గుర్తించి ధ్వసం చేసిన ట్లు చెప్పారు. అనుమానిత కల్తీ ఆహార పదార్థాలైన బ్యాచ్ నెంబర్ మ్యాను ఫ్యాక్చరింగ్ డేట్ లేకుండా స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన 5వేల 500 విలువ గల 17 నూడుల్స్ ప్యాకెట్ల ను, 28 సోంపు ప్యాకెట్ల ను సీజ్ శాంపుల్స్ తీసి ప్రయోగ శాల కు తరలించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ కవర్లలో ఉంచిన చికెన్ స్వాధన పరుచు కుని శాంపిల్ యొక్క రిజల్ట్ ఆధారంగా కేసులు నమోదు చేస్తామన్నారు. హోటల్ యాజమాన్యానికి ఇంప్రూవ్మెంట్ నోటీస్ , ఎఫ్ఎస్ఎస్ఐ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. స్పెషల్ డ్రైవల్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు వేణుగోపాల్, సిహెచ్ కృష్ణ మూర్తి, మనోజ్ కుమార్ , పి. స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను

# వేగవంతంగా పూర్తి చేయాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

పరకాల, మే 30, మేజర్ న్యూస్: అమ్మ ఆదర్శ పాఠశాలలో మంజూరు చేసిన పనులను పాఠశాలలు ప్రారంభం అయ్యే లోపు పూర్తి చేసి అందంగా ముస్తాబు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం పరకాల మండలంలోని కామారెడ్డి పల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరకాల ఉర్దూ మీడియం పాఠశాలలో పనులు అసంపూర్తిగా ఉన్న వాటిని వెంటనే పూర్తి చేసి పంంపిస్తే వెంటనే బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. పనులు పూర్తయిన పాఠశాలలో పేయింటింగ్ చేసిన తరువాత బెంచీలు కుర్చీలు తదితర సామగ్రిని సరఫరా చేస్తామని చెప్పారు. కాంపౌండ్ వాల్ ఉన్న పాఠశాలల్లో మంచి మొక్కలు నాటి అందంగా తీర్చి దిద్దాలని అన్నారు. అనంతరం ఎరువులు విత్తనాల దుకాణాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మరాదని ఒకవేళ







ఏవైనా పిర్యాదులు వస్తే దుకాణాదారులపై తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మండల వ్యవసాయ శాఖ అధికారి ఎప్పటికప్పుడు తమ సిబ్బంది తో తనఖీలు చేయించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటనారాయణ, రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కె నారాయణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు తహసీల్దార్ ఏ.వీ భాస్కర్, మునిసిపల్ కమీషనర్ నరసింహ, మండల విద్యాశాఖ అధికారి రమాదేవి, ఐకేపి ఏపియం క్రాంతి, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.ఓ.ఏలు, టి.యల్.యఫ్ లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగని స్ట్రీట్ లైట్లు


### ఇబ్బందులు పడుతున్న స్థానికులు

### పట్టింపు లేని మున్సిపల్ అధికారులు

పరకాల, మే 30, మేజర్ న్యూస్: పరకాల పట్టణంలోని ప్రధాన రహదారి పై ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్లు కొన్ని పని చేయకపోవడంతో ఇబ్బందులు



పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా ఎన్హెచ్ 353 సిలో స్ట్రీట్ లైట్లు పని చేయకపోవడంతో రాత్రి పూట రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. జాతీయ రహదారిపై కొన్ని లైట్లు పనని చేస్తుండగా మరి కొన్ని లైట్లు పని చేయకపోవడం చీకట్లో మగ్గుతు



న్నామని స్థానికులు వాపోతున్నారు.సరైన వెలుతురు లేకపోవడంతో డ్రైవర్లకు హైవేను సురక్షితంగా నావిగేట్ చేయ డం కష్టతరం కావడమే కాకుండా రోడ్డు ప్రమాదాల ప్రమాదాన్ని పెంచుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇంకా రోడ్డు ప్రక్కన ఉన్న తుమ్మ చెట్లు దారి కనబడకుండా చేస్తున్నాయని డివైడర్ మధ్యలో పెంచిన చెట్లు ఎండి పోతున్నాయని వారు తెలిపారు. పని చేయని స్థానంలో కొత్త స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

### ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన

### ఎన్ఎస్‌యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి శివ సాయి కృష్ణ రెడ్డి



కాటారం, మే 30, మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు కాటారం మండలం దామరకుంట గ్రామంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు జి శివ సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దామరకుంట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ సాయి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో అభిమాన సంపాదించుకున్న నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు అని కొనియాడారు. ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో జీవించాలని శివ సాయి కృష్ణారెడ్డి కోరారు. రానున్న రోజులలో పార్టీలో ఉన్నత పదవులు పొందాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ముద్దం బాపు యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆకుల చంద్రశేఖర్, రామగుండం శ్రీనివాసచారి, మాజీ వార్డ్ మెంబర్లు కోడి ప్రవీణ్, ఇండ్ల సందీప్, బాసాని రాజస్వామి, బండం బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి ,మే 30, మేజర్ న్యూస్: జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాలలో జూన్ 9న నిర్వహించే గ్రూప్ -1 పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ పై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జూన్ 9 న నిర్వహించనున్న గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా లో ఉన్న అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతతో పాటు పరీక్ష కేంద్రాల చుట్టూ





ఉన్న పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పర్యవేక్షించాలన్నారు. పరీక్ష పూర్తయ్యేంత వరకూ నిరంతర నిఘా తప్పనిసరి అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థుల కోసం పరీక్ష కేంద్రాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశం లో సెంట్రల్ జోన్ డీసీపీ ఎం. ఎ.భారీ , హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ , ఆర్టీసీ డీఎం ధరం సింగ్, అన్ని పరీక్ష కేంద్రాల అధికారులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఓట్ల లెక్కింపు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా



భూపాలపల్లి రూరల్ మే 30 మేజర్ న్యూస్ సూర్య: జూన్ 4వ తేదీన జరగనున్న పార్లమెంటు ఓట్ల లెక్కింపులు ఎలాంటి పొరపాట్లకు తావివ్వ కుండా నిష్పక్షపాతంగా నిక్కచ్చిగా చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్ని కల అధికారి భవిష్ మిశ్రా తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాల యపు సమావేశపు హాలులో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెం ట్లు, మైక్రో అబ్సర్వ్లకు కౌంటింగ్ ప్రక్రియ పైనిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లాలో 317 పోలింగ్ కేంద్రాల వారిగా ఓట్లు లెక్కింపు చేసేందుకు 18 రౌండ్లు ఉంటాయని, ఇందుకొరకు 18 టేబుల్స్ ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. ప్రతి టేబుల్ పర్యవేక్షణకు ఒక మైక్రో అబ్జర్వ్ ను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది 4వ తేదీన ఉదయం 6 గంటలకు వరంగల్ లోని కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు.వరంగల్ నియోజకవర్గంలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని నోటా తో కలిపి మొత్తం 43 కాలాలను జాగ్రత్తగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ర్యాన్డం గా 5 వివి ప్యాట్స్ లెక్కింపు చేయడం జరుగుతుం దని ఆయన సూచించారు. లెక్కింపు కేంద్రంలోకి సెల్ ఫోన్స్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో మంగీలాల్, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రోబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కుల కోసం పోరాడాలి




పర్వతగిరి (మే 30) సూర్య న్యూస్: కార్మిక హక్కుల కోసం పోరాడండి మతో న్మాదాన్ని వ్యతిరేకించండి అంటూ సిఐటియు 54వ వ్యవస్థాపక దినోత్స వంలోనకర కంటి రామచందర్ పిలుపు ఇచ్చారు. సిఐటియు 54వ వ్యవ స్థాపక దినోత్సవాన్ని , పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో, సిఐటియు మండల ఒగ్గు యాకయ్య అధ్యక్షతన, జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్ పాల్గొని మాట్లాడుతూ కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడుకుంటూ, కార్మికవర్గ రాజ్యాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో, ఏఐటీయూసీ నుండి, కలకత్తా మహాసభల్లో, 1970మే30వ,తేదీనసిఐటియు ఏర్పడిందన్నారు. కార్మిక వర్గసామరస్యం నుండి, కార్మిక వర్గ పోరాటం కోసం, ఏర్పడిందన్నారు. ఈ సంఘానికి వ్యవస్థాపక జాతీయ ప్రధాన కార్యదర్శిగా, బీటీ రణదీవే, జాతీయ అధ్యక్షులుగా, పి రమణమూర్తి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో, అధ్యక్ష కార్యదర్శు లుగా పర్స సత్యనారాయణ నండూరి ప్రసాదరావు, పని చేశారన్నారు. స్వతం త్రానంతరం అనేక కుట్రలకు అనేక నిర్బంధాలకు గురైందన్నారు. ఎమర్జెన్సీని సైతం ఎదుర్కొన్నారు అన్నారు. అయినా గత 54 సంవత్సరాలుగా సిఐటియు ముందుండి ఐక్య ఉద్యమాలను నడుపుతుందన్నారు. గత పది సంవత్సరాల్లో మోడీ ప్రభుత్వం కార్మికులకు ఉన్న ప్రాథమిక హక్కులైన 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులు యాజమాన్యాలకు అనుకూలంగా తీసుకువ చ్చిందని విమర్శించారు. రైతులకు వ్యతిరేకంగా కార్పొరేట్ల కు అనుకూలంగా మూడు నల్ల చట్టాలను బలవంతంగా రుద్దాలని ప్రయత్నిస్తే కార్మికులు, రైతులు ఏకమై నల్ల చట్టాలను రద్దు చేసేంతవరకు పోరాడామని గుర్తుచేశారు. రాష్ట్రంలో 15 ఏళ్లుగా షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాలు సవరణ చేయడం మానేశారని, దీంతో ప్రతిరోజు నిత్యావసరాల ధరలు పెరుగుదలతో కార్మికుల నిజవేతనాలు అధమ స్థాయికి పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల విరోచిత పోరాటాన్ని గుర్తు చేశారు. పోరాడిన కార్మికులు, మున్సిపల్, పంచాయతీ, ఏపీఎండిసి, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు పోరాడే వేతనాలుపెంచుకున్నారన్నారు. ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా, అంగనవాడి, ఆశ, ఆని మేటర్స్ స్కీం వర్కర్లను, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసేంతవరకు, అసంఘటితరంగ కార్మికులైన , , కార్మికుల జీవితాలకు భద్రత కల్పించెంతవరకు అలుపెరగని పోరాటాలకు కార్మికవర్గం సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, రాజ్యాంగాన్ని కాపాడుకొని, కుల తత్వానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నకర కంటి రామచందర్ మాట్లాడుతూ, కార్మిక కర్షక, ఐక్యత సాధించాలన్నారు, ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలన్నారు, వ్యవసాయ కూలీలకు, భూమికోసం పోరాడాలని, కార్మిక వర్గం సిఐటియు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, కేరళ మాధురి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్స్ కార్మికుల రెగ్యులర్ చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అమల కోసం పోరాడాలని, కనీస వేతనం 26000, సాధించాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసేది సిఐటియు మాత్రమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో, మండల అధ్యక్షులు నకరకంటి రామచందర్ గ్రామ అధ్యక్షులు ఒగ్గు యాకయ్య , పసునూరి మహేందర్ చెదల వెంకన్న వెంకట సాయిలు ఎల్లయ్య కొమరమ్మ ఒగ్గు సుగుణమ్మ సముద్రాల మైసయ్య కడియం యాకరాములు తదితరులు పాల్గొన్నారు.